
RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మార్చి : 05 బుధవారం సంపుటి : 29 సంచిక : 55

# పురో 'గతి' లేని పునరావాసం..!

## వసతుల కల్పనలో జాప్యం




(అగ్ని ప్రతినిధి,మార్కాపురం)

వెలిగొండ ప్రాజెక్ట్ పై ప్రభుత్వం దృష్టిసారించి పనులు చేపట్టింది. కొత్తగా కాంట్రాక్టర్లు బాధ్యత తీసు కోవటం,ముఖ్యమంత్రి సమీక్షలు తరువాత ప్రాజెక్ట్ పనులు ముందుకు కదిలాయి.అయితే ప్రాజెక్ట్ పూర్తి చేయటంతో పాటు నిర్వాసీతుల సమస్య పరిష్కరించటం కూడా ఇందులో ప్రధాన అంశం కావటంతో ఈ విషయంపై ప్రజలు ఆందోళనలు చెందుతున్నారు. ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న ముంపు గ్రామాల ప్రజలకు పునరావాసం కల్పించేందుకు చేపట్టిన పునరావాస కాలనీల నిర్మాణం ఏళ్ల తరబడి నత్తనడకన సాగుతోంది. ప్రాజెక్టు కారణంగా ముంపు భారిన పడనున్న గ్రామాల ప్రజల కోసం ఏర్పాటు

2 లో

# ఎనీ టైం మద్యం....!

## ముడుపుల తో సరి.....!!

### ప్రతి రెస్టారెంట్లో మద్యం అమ్మకాలు...!!



బాటిల్ పై
50 రూపాయలు
అదనంగా వసూలు... !!
24 గంటలు
మద్యం అమ్మకాలు......!!

అగ్ని న్యూస్,
యర్రగొండపాలెం (మార్చి 04) : ఎర్రగొండపాలెం ఎక్సైజ్ అధికారుల పనితీరు వివాదాస్పదంగా మారింది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం బెల్టు షాపులను

2 లో

# స్వాదీనం చేసుకోవడమేనా?...

## శిక్షించేది ఉందా?

- ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై చర్యలు ఏవి?



(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

మార్కాపురం ప్రాంతంలో రెవెన్యూ అధికారులు,భూ ఆక్రమణ దారులపై విరుచుకు పడుతున్నారు. మంగళవారం మండలం లోని తిప్పాయపాలెం సమీపం లోని భూపతిపల్లి ఇలాకాలో జాతీయ రహదారి పక్కన ఆక్రమణకు గురైన సర్వే నెంబర్ 477లో సుమారు 3 కోట్ల విలువ చేసే 3.76 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు. సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, తహాశీల్దార్ చిరంజీవి లు భూమి మీద కు వెళ్లి, స్వాదీనం చేసుకున్నారు. ఇటీవలే మండలం లోని వేములకోట గ్రామంలో సర్వే నెంబర్ 982 లో 101.69 సెంట్లు వాగు పోరంబోకు లో దాదాపు 32 ఎకరాల భూమి ఆక్రమణలో ఉంది. విషయం తెలుసుకున్న అధికారులు,ఆ భూమి స్వాధీనం చేసుకున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా అధికార పార్టీ అండదండలతో నాయకుల

3 లో

# ఫించన్ కోసం ఎదురు చూపులు..!

(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)



- ఆరు పదులు దాటినా వృద్ధాప్య ఫించన్ లేదు
- కాళ్ళు వంకర పోయి మంచాన పడ్డా వికలాంగుల ఫించన్ లేదు..

వయసు ఆరు పదులు దాటింది. మూడు సంవత్సరాల క్రితం కాళ్లు వంకర పోయి మంచానికి పరిమితమైన పరిస్థితి. రెక్కాడితే కానీ డొక్కాడని స్థితిలో ఉన్న పెద్దాయనకు పించన్ వస్తే కాస్త గంజి నీళ్ళు తాగొచ్చని గంపెడంత ఆశ. మూడు సంవత్సరాల నుండి పించన్ కోసం అందరిని అడిగి చూశాడు. అధికారులు పట్టించుకోలేదు, నాయకులు వినిపించుకోలేదు.ముగ్గురు సంతానం ఉంటే ఇద్దరిని కాలం తనతో కలుపుకుని పోయింది. మిగిలిన ఒక్కడు వేరు కుంపటి పెట్టుకొని జీవిస్తున్నాడు. జీవితాంతం కళ్ళల్లో పెట్టుకొని చూసుకుంటానని తెచ్చి పెడుతుంది. ఇండ్లలో పాచి పని చేసి కట్టుకున్నోడిని కంటికి రెప్పలా కాపాడుతూ వస్తుంది.పించన్ కోసం ఎదురు చూస్తున్న ఆ..వ్యక్తి..ఆవుల శ్రీనివాస్, దాదాపు 62 సంవత్సరాల వయస్సు.సినిమా థియేటర్ లో పనిచేసి చాలా సంవత్సరాల పాటు కుటుంబాన్ని పోషించాడు.మూడు సంవత్సరాల క్రితం కాళ్లు వంకర పోయి నడవలేని స్థితిలో ఇంటికి పరిమితం అయ్యాడు. ముగ్గురు సంతానం ఉంటే ఇద్దరు అర్థాంతరంగా మృతి చెందారు. మరో కుమారుడు వేరేగా ఉంటూ జీవనం సాగిస్తున్న పరిస్థితి.ఆవుల శ్రీనివాస్,బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. టీడీపీ లో కీలక కార్యకర్త. గతంలో పార్టీ కోసం ఖర్చు చేసి మరీ పనిచేశాడు.ఇప్పుడు కాలం కలిసి రాలేదు.. కనీసం ఫించన్ వస్తే, నాలుగు వేళ్ళు నోట్లో పెట్టుకోవచ్చని ఆశగా ఎదురు చూస్తున్నాడు.బార్య ఇండ్లలో పాచి పని చేస్తుంది..ఆ సంపాదన తోనే కుటుంబ పోషణ. టీడీపీ కార్యకర్త కష్టాన్ని, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కనికరించి కాపాడాలని స్థానికులు ఆశగా ఉన్నారు.

# పురో 'గతి' లేని పునరావాసం..!

**మొదటి పేజీ తరువాయి**

అవుతున్నాయి. గుండంచర్ల, సుంకేసులలోని కొందరికి తోకపల్లి వద్ద, సుంకేసులలోని మరి కొందరికి గోగులదిన్నె వద్ద, సాయిరాం నగర్, రామలింగేశ్వరపురం, కృష్ణానగర్, లక్ష్మీపురం గ్రామాలకు ఒందుట్ల వద్ద పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. అయితే ఈ కేంద్రాల పురోగతిని పరిశీలిస్తే తోకపల్లివద్ద జరుగుతున్న పునరావాస కేంద్రంలో రోడ్ల ఏర్పాట్లతో పాటు కొన్ని ప్రభుత్వ భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయి.ఓవర్ హెడ్ ట్యాంకును రెండు చోట్లవంతెనలను,మరో చోట కల్వర్టులు నిర్మించారు. ఇంకా అంగన్ వాడీ, ప్రభుత్వ పాఠశాల భవనాలు నిర్మాణం జరగాల్సి ఉండగా పనుల్లో వేగం కనిపించటం లేదు. సిమెంటు రోడ్లు, సైడు కాలువలు కూడా పూర్తిస్థాయిలో నిర్మాణం జరగలేదు. 2017 ఆగస్టులో ఈ పునరావాస కేంద్రాన్నిపరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి పనులను వేగవంతం చేయాలని, దాదాపు 7 కోట్ల రూపాయలతో జరుగుతున్న పనులను మరో 6 నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు. 2025 వ సంవత్సరంలో ఉన్నా పనులు ముందుకు సాగడం లేదు .ఇడుపూరు-1 లో మాత్రం పనులు కొంత మేర పూర్తి అయి కనిపిస్తున్నాయి. ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడీ భవనం, ఓ వర్ హెడ్ ట్యాంకుతో పాటు విద్యుత్ సరఫరా కూడా ఏర్పాటు చేసి తాగునీటి సౌకర్యాలకు కూడా చేతిపంపులు, కొళాయిలను ఏర్పాటు చేసి ఉన్నాయి. అయితే వీటి తరువాత ఏడాదిగా ఈ కాలనీలో పనులు జరుగుతున్న దాఖలాలు లేవు.ఇడుపూరు-2లో పనులు కేవలం సిమెంటు రోడ్లు, సైడు కాలువలు మాత్రమే పూర్తి అయి ఉన్నాయిఅక్కడక్కడ కల్వర్టులను ఏర్పాటు చేశారు. అంగన్ వాడీ, పాఠశాల భవనాలు పూర్తి అయ్యేదశలో కనిపిస్తున్నాయి. విద్యుత్ లైన్లను ఏర్పాటు చేశారు. రామాలయం, చర్చి, కమ్యూనిటీ హాలు నిర్మాణాలుపూర్తి స్థాయిలో చేపట్టాల్సి ఉంది .మొత్తం మీదపునరావాస కేంద్రాలలో మౌలిక వసతుల ఏర్పాట్లకేఇంకా సమయం పట్టే అవకాశాలు కనిపిస్తుండగా నివాసాల ఏర్పాటుకు జాప్యం కానున్న విషయం స్పష్టంగాకనిపిస్తుంది. అధికారులు ఎప్పటికప్పుడు త్వరితగతిన పూర్తి చేస్తామని ప్రకటనలు చేయటం తప్పా కాంట్రాక్టర్లతో పనులు వేగవంతమయ్యేలా చూడటం లేదు.ఏళ్ల తరబడి పనులు కొనసాగుతూనేఉండటంతో నిర్మాణాలకు కొత్త సమస్యలు తలెత్తుతున్నాయిపెరుగుతున్న నివాసాల సంఖ్యప్రాజెక్టునిర్మాణంతో పాటు పునరావాస కేంద్రాల ఏర్పాటులో జరుగుతున్న ఏళ్ళ తరబడి జాప్యం కారణంగాప్రారంభదశలో ఉన్న నివాసాల సంఖ్య కన్నా ఇప్పుడుపెరుగుతున్నాయని ప్రజలు అధికారులకు విన్నవించుకుంటున్నారు.ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించినప్పుడు ఉన్న కుటుంబాలతో పాటు 18సంవత్సరాలు నిండిన వారికి ఇంటి స్థలం ప్యాకేజీ విషయం తేల్చాలనిఇప్పటికే సంఖ్య కన్నా ఇప్పుడు పెరుగుతున్నాయని నిర్వాసితులు ఉన్నతాధికారులనుకోరారు. ఆర్ఆర్కమిషనర్ రేఖారాణి ఆ యాగ్రామాల్లో పర్యటించి వాస్తవపరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిప్యాకేజీ విషయం తేలుస్తామని చెప్పినప్పటికీ ఇప్పటికి స్పష్టత లేదు. మరో వైపు అప్పట్లో ఇచ్చిన నివాస స్థలాల పట్టాల విషయంలో కొందరికికేటాయించిన ప్లాట్లను మరొకరికి మార్పు చేసి ఇప్పుడు ఇస్తున్నారని అధికారులపై ఆరోపణలు వచ్చాయి.





జాప్యం జరిగే కొద్ది ఇటువంటి కొత్తసమస్యలు ఉత్పన్నమవుతుండగా అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలోఉన్న పరిస్థితిని పరిశీలిస్తూ త్వరితగతిన పునరావాస కేంద్రాలను పూర్తి అయ్యేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

**స్థల సేకరణే జరగని గ్రామాలు**

ఒకవైపు కొన్నిచోట్ల పునరావాస కేంద్రాలకు స్థల సేకరణ జరిగి నిర్మాణాలు జరుపుతుండగా ఇప్పటికి కూడా కొన్ని గ్రామాలకు స్థల సేకరణ చేయలేకపోవటం విశేషం. గుండంచర్ల, గొట్టిపడియ, అక్కచెరువు గ్రామాల నిర్వాసితుల కోసం కాలనీల నిర్మాణానికి ఇప్పటికి కూడా స్థలం సేకరించలేదు. మరి వారికి కాలనీల నిర్మాణం ఎప్పటికి పూర్తయ్యేనో ఏమో అధికారులకే తెలి యాలి. ఇడుపూరు వద్ద కొంత స్థలాన్ని సేకరించినప్పటికీ దానిపై గుండంచర్ల వాసులు కోర్టుకు వెళ్లి తక్కువ భూములనుఎక వగా చూపి కొందరుప్రభుత్వ సొమ్మును కాజేసే ప్రయత్నం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. దానిపై వివాదం నడుస్తూనే ఉంది. ఇటువంటి ఎన్నో సమస్యలు ఇంకా ఉత్పన్నమవుతున్నాయిఇకనైనా అధికారులు పునరావాసం ప్యాకేజీ అంశాలపై దృష్టిసారించాలని ముంపు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఎనీ టైం మద్యం....!



**మొదటి పేజీ తరువాయి**

నియంత్రించండి అని చెబుతుంటే బెల్టు షాపులతోనే ఆదాయం అంటూ ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులకు అనుమతి ఇచ్చారు. గ్రామాలలో మంచినీరు దొరకని పరిస్థితి ఉందేమో కానీ మద్యం దొరకని గ్రామాలుబెల్ట్ షాపులు లేవన్నది అతిశయోక్తి కాదు సర్కిల్ పరిధిలో అన్ని గ్రామాలలో యదేచ్ఛగా బెల్టు షాపులు నిత్య కళ్యాణం కొనసాగుతూనే ఉన్నాయి. బెల్ట్ షాపుల ఏర్పాటుకు ప్రతినెల ఆయా గ్రామంలోని బెల్ట్ షాపు నిర్వాహకులు, ఎక్సైజ్ అధికారులకు ముడుపులు సమర్పిస్తున్నారని సమాచారం. గ్రామాలలోని బెల్ట్ షాపులకు మద్యం సాక్షాత్తు అధికారుల కళ్ళ ముందు వెళ్తున్నా, అవి మాకు కనపడటం లేదంటూ కళ్ళు మూసుకున్నారని ప్రజలు అంటున్నారు. ఏదో మొక్కుబడిగా రెండు రోజులకోమారు గ్రామాలలో పర్యటిస్తున్నామంటూమొక్కుబడి దాడులు చేయటమే తప్ప కళ్ళ ముందు బెల్ట్ షాపులు కనపడుతున్న ఎక్సైజ్ అధికారులకు పట్టడం లేదు.తెల్లవారుజామున నాలుగు గంటల నుండి మధ్యమమ్మకాలు ఎక్సైజ్ కార్యాలయం వద్దనే జరుగుతున్న తమకేమీ పట్టనట్లు వారు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు. అలాగే మండల పరిధిలో ఉన్న ప్రతి వైన్ షాపులలో సిట్టింగ్ కు అనుమతి ఇచ్చిన ఘనత స్థానిక ఎక్సైజ్ అధికారులకు మాత్రమే దక్కుతుంది కళ్ళముందు ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా నిర్వహణ జరుగుతున్న ముడుపుల మత్తులో మునిగి తేలుతూ నెలవారి మామూలుగా అలవాటు పడి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విధులు నిర్వహిస్తున్నారు అన్నది సత్యం. రాష్ట్ర ప్రభుత్వం ఆశయాలకు తూట్లు పొడవడమే కాక ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తున్న అధికారుల పనితీరుపై లజిల్లా అధికారులైన స్పందించాలి. లేనిపక్షంలో కూటమి ప్రభుత్వం పనితీరు ఇలాగే ఉంటుందంటూ ప్రజలసైతం విమర్శించే స్థాయి నెలకొంది. మద్యం షాపుల ఏర్పాటు జరిగిన నాటి నుండి యదేచ్ఛగా గ్రామాలలో ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపులకు అనుమతి ఇచ్చిన మాట మాత్రం వాస్తవం. ప్రతి గ్రామంలో బడ్డీ బంకులలో మద్యం అమ్మకాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎనీ టైం మనీ అనే పదానికి అపహాస్యం చేస్తూ ఎనీ టైం మద్యం అమ్మకాలకు శ్రీకారం చుట్టిన ఘనత ఎర్రగొండపాలెం ఎక్సైజ్ అధికారుల కు మాత్రమే దక్కింది... జిల్లా అధికారులైన స్పందించి అక్రమ మద్యం అమ్మకాలపై దృష్టి సారించాలని బెల్టు షాపులను నియంత్రించాలని ఏర్పాటుకు సహకరించిన ఎక్సైజ్ అధికారుల విచారించాలని ప్రజలు కోరుతున్నారు



ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## స్వాదీనం చేసుకోవడమేనా? ...శిక్షించేది ఉందా?

మొదటి పేజి తరువాయి

వెన్ను దన్నుతో భూ ఆక్రమణదారులు యధేచ్ఛగా ప్రభుత్వ భూములు ఆక్రమించుకుంటూ, అనుభవిస్తూ ఉంటే కేవలం స్వాధీనం చేసుకోవడమేనా? ఆక్రమించుకున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వారిని ఊచలు లెక్కించే పరిస్థితికి తీసుకొచ్చే అవకాశాలు ఏమైనా ఉన్నాయా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు, భూములు స్వాధీనం చేసుకుని ఒక నోటీసు బోర్డు పెట్టి చేతులు దులుపుకుంటే మరోచోట మరో ఆక్రమణదారుడు, భూములు ఆక్రమించడనే గ్యారెంటీ ఏముంది అనేది ప్రజల ప్రశ్న. ఒకరిద్దరు ఆక్రమణదారులకు జైలు శిక్ష పడి, ఆస్తులు జప్తు చేయబడితే భవిష్యత్తులో ప్రభుత్వ భూమిని ఆక్రమించాలంటే భూ ఆక్రమణదారుడికి చెమటలు పట్టే పరిస్థితి వస్తుంది. అలా కఠినమైన చర్యలు తీసుకుంటేనే ప్రభుత్వ లేదా ప్రైవేటు భూముల ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందనేది జనం యొక్క అభిప్రాయం. మరి సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, జిల్లా ఉన్నతాధికారులకు ఎలాంటి నివేదిక ఇచ్చి, ఇలాంటి కఠినమైన చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం మరి.

# ప్రాజెక్టుపై మాట్లాడే నైతిక హక్కు వైసిపికి ఏ మాత్రం లేదు

## - వైసిపి ఎమ్మెల్యే, రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి తో చర్చకు సిద్ధం

## - బిజెపి రాష్ట్ర నేత డాక్టర్ ఏలూరి

(అగ్ని ప్రతినిధి,అమరావతి)



శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండా పశ్చిమ ప్రకాశం ప్రజలను తీవ్రంగా మోసం చేసిన వైసిపి పార్టీకి, ఆ పార్టీ ఎమ్మెల్యేలకు వెలిగొండ గురించి మాట్లాడే నైతిక హక్కు ఏ మాత్రం లేదని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి ధ్వజమెత్తారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులపై తమ ప్రభుత్వ హయంలో జరిగిన నిధుల కేటాయింపుపై బహిరంగంగా చర్చించేందుకు మేము సిద్ధంగా వున్నామని ఇటీవల వైసిపి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ చేసిన సవాల్ కు డాక్టరు ఏలూరి స్పందిస్తూ,చర్చకు నేను రెడీగా వున్నానని, ఎక్కడికైనా వచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని, ప్లేస్ మీరే చెప్పండని ఆయన వైసిపి నేతలకు సవాల్ విసిరారు.తాము అధికారంలోకి వస్తే ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు అందిస్తామని2019 ఎన్నికల్లో ప్రజలకు పదేపదే మోసం మాటలు చెప్పి లబ్ధి పొందిన వైసిపి గత ఐదు సంవత్సరాల కాలంలో నిధులుకేటాయించకుండా కాలక్షేపం చేసిందని విమర్శించారు. ప్రాజెక్టును పూర్తి చేయాలనే సంకల్పంతో ఎన్డీప ప్రభుత్వం వెలిగొండ కు బడ్జెట్లో నిధులు కేటాయించి ముందుకు వెళ్తుంటే దాన్ని తట్టుకోలేని వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ప్రభుత్వంపై విమర్శలు చేయడం అర్థరహితమని ఏలూరి అన్నారు. ముంపు గ్రామాల బాధితులకు ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయకపోగా, మరోవైపు ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి చేయకుండా, కేవలం గత ఎన్నికల్లో ఓట్లు లబ్ధి పొందేందుకు నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పూర్తి కాని ప్రాజెక్టును జాతికి చేస్తున్నట్లు ప్రకటించడం ఆయనకే చెల్లిందని విమర్శించారు.ప్రాజెక్టు నిర్మాణంపై వైసీపీ నాయకుల మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని డాక్టర్ ఏలూరి తీవ్రంగా విమర్శించారు. వెలిగొండ ప్రాజెక్టు తాము పూర్తి చేసి జాతికి అంకితం చేసినట్లు వైసిపి పేర్కొంటుండగా మరోవైపు అదే పార్టీకి చెందిన ఎమ్మెల్యే ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి చెయ్యాలని పాదయాత్ర చేస్తానని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.గత ఐదు సంవత్సరాల కాలంలో ప్రాజెక్టును పూర్తి చేయకుండా అలాగే మార్కాపురాన్ని జిల్లా కేంద్రం ప్రకటించకుండా ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేసిన వైసిపి నేతలను ప్రజలను క్షమించరాని ఆయన అన్నారు. ఎమ్మెల్యే తాడిపత్రి చంద్రశేఖర్ కేవలం పబ్లిసిటీ పొందేందుకు మీడియా ముందుకు పదేపదే రావడం ప్రభుత్వంపై అర్థం పర్థం లేని విమర్శలు చేయడం ఆయనకు అలవాటుగా మారిందని విమర్శించారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారనే విషయాన్ని ఎమ్మెల్యే గ్రహించాలని, బిజెపి నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి అన్నారు.

## పట్టణంలో తీవ్రమవుతున్న ట్రాఫిక్



అగ్ని న్యూస్,మార్కాపురం(మార్చి 04): పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోంది. స్థానికంగా మార్కెట్ సమీపంలో మార్కెట్ కు వచ్చే ప్రజలు ద్విచక్ర వాహనాలను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేస్తుండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పోలీస్ అధికారులు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే వాహనాలను నిలపాలని తెలియజేస్తున్నప్పటికీ వాహనదారులు అవి పట్టినట్టుగా వ్యవహరిస్తున్నారని దీంతో ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతుందని స్థానికులు తెలుపుతున్నారు.

# వైభవంగా అమలక లక్ష్మీనారాయణ స్వామి వారి కళ్యాణం





అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 04):

పట్టణంలోని జవహర్ నగర్ కాలనీలో వెలసి ఉన్న శ్రీదేవి భూదేవిసమేత శ్రీ అమలక లక్ష్మీనారాయణ స్వామివారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. మంగళవారం శ్రీదేవి భూదేవి సమేత అమలక లక్ష్మీనారాయణ స్వామి యొక్క కళ్యాణాన్ని కనుల పండుగ నిర్వహించారు. అర్చక స్వాములు కోడన కంటి రఘునాథచార్యులు, శ్రీనివాసచార్యులు, మానేపల్లి లక్ష్మీనారాయణ చార్యులు, శ్రీ చరణ్ లు వేద మంత్రోశ్చరణల నడుమ స్వామి వారి యొక్క కళ్యాణ క్రతువులను వైభవంగా నిర్వహించారు. కళ్యాణం శాశ్వత ఉభయదారులుగా ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి దంపతులు, డివి.కృష్ణారెడ్డి దంపతులు, గోళ్ళ వాసుదేవరావు దంపతులు, బట్టగిరి స్వామి రెడ్డి దంపతులు,ఏరువ శివ నారాయణ రెడ్డి దంపతులు, అన్నపురెడ్డి కృష్ణారెడ్డి దంపతులు వ్యవహరించారు.



ఆలయ కమిటీ ప్రతినిధులు ఉత్సవాలను పర్యవేక్షించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ నెల 9వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు సాగుతాయనికమిటీ ప్రతినిధి జీసీ వెంకటరెడ్డి తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## చెత్త సంపద తయారీ కేంద్రాలను పరిశీలించిన...ఈవో ఆర్డి కే జి ఎస్. రాజు



అగ్ని న్యూస్ పెద్దారవీడు (మార్చి 04) : మండలం లోని పుచ్చకాయ పల్లె, దేవరాజు గట్టు గ్రామాలలో వర్మీ తయారీ కేంద్రాన్ని మంగళవారంఈవో ఆర్డి కే జి ఎస్. రాజు పరిపాలించారు. చెత్త సంపద తయారీ కేంద్రాల్లో వర్మీ కంపోస్టు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సిబ్బందిని ఆదేశించారు. దేవరాజు గట్టు, పుచ్చకాయ పల్లె గ్రామాల్లో నిర్మించిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను పూర్తిచేయాలన్నారు. ఈ సందర్భంగా ఈ ఓ ఆర్డి మాట్లాడుతూ... చెత్త సంపద కేంద్రాల్లో మరమ్మతులుంటే తక్షణమే చేయాలని, వర్మీ తయారీ గురించి ఆరా తీశారు. అనంతరం గ్రామ సచివాలయాలను సందర్శించి చెత్త సేకరణ గురించి సిబ్బందికి అవగాహన కల్పించి, వారి పనితీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పంచాయతీ సెక్రెటరీ లు వి. సంధ్య, డి . రామ కోటమ్మ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లె పండుగలో సీసీ రోడ్లు నిర్మాణం



**- ఎంపీడీవో బి.శ్రీనివాసులు**


అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 04) : కూటమి ప్రభుత్వం వచ్చాక పల్లెల్లో రహదారుల నిర్మాణం కోసం మూడు కోట్ల 15 లక్షల రూపాయలు ఖర్చు చేశామని మార్కాపురం ఎంపీడీవో బి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం అయన అగ్ని ప్రతినిధితో మాట్లాడుతూ గత సంక్రాంతికి పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సిసిరోడ్లను నిర్మించామన్నారు. మండలంలోని రాయవరం గ్రామంలో 22 లక్షలతో, జంకె రామిరెడ్డి కాలనీలో 15 లక్షలతో, దరిమడుగు గ్రామం లో 20 లక్షలతో, నాగులవరం లో 20 లక్షలతో, జమ్మనపల్లెలో 15 లక్షలతో, భూపతి పల్లి లో 10 లక్షలతో, బొడిచర్ల లో 10 లక్షలతో, తూర్పు పల్లె లో 10 లక్షల తో, గోగులదిన్నె గ్రామంలో 10 లక్షలతో, చింతకుంట గ్రామంలో 10 లక్షలతో ,పెద్ద నాగులవరం గ్రామంలో 25 లక్షలతో, బోడపాడు గ్రామంలో 15 లక్షలతో ,పెద్ద యాచవరం గ్రామంలో 20 లక్షలతో, మన్యం వారి పల్లి గ్రామంలో 15 లక్షలతో,నాయుడు పల్లిగ్రామంలో 5 లక్షలతో , గజ్జలకొండ లో 10 లక్షలతో, కొలభీముని పాడులో 20 లక్షలతో, పడమటి పల్లె లో 10 లక్షలతో, నికరంపల్లిలో 15లక్షలతో, రాజుపాలెం గ్రామంలో 20 లక్షలతో సిసి రోడ్ల ను నిర్మించామని, అలాగే రాయవరం టెంపుల్ రోడ్‌కు 10 లక్షల రూపాయలు ఖర్చు చేశామన్నారు. సిసి రోడ్ల నిర్మాణం ద్వారా పల్లెల్లో పల్లె పండుగ వచ్చింది అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మిర్చి రైతు కన్నీరు....!

## - భారీగా ధరలు పతనం...!
## - ఎకరాకు గరిష్టంగా రూ. లక్షన్నర వరకు నష్టం..!

అగ్ని న్యూస్, పెద్దారవీడు(మార్చి 04) :

మండలం లో మిర్చి రైతులు సంక్షోభంలో చిక్కుకుంటున్నారు. తత ఏడాది కాలంగా ధరల తగ్గదలతో మిర్చి సాగు గిట్టుబాటు కాక రైతులు అల్లాడుతున్నారు.పెట్టుబడి పెరగడం, ఆదాయం తగ్గదంతో ఎకరా ఒక్కంటికీ లక్షన్నర రూపాయల వరకూ రైతులు నష్టపోతున్నారు. 2019-20, 2020-21లో సగటు ధరరూ.12 వేలు, 2021 -225 5.13 3, 2022-235 5. 20,500., 2023-245 5.20 2 . 2024-25లో ఈ ధర రూ.13 వేలకు పతనమైంది. గత ఏడాది జనవరి నుంచి ఈ ఏడాది జనవరి వరకు గరిష్ట సగటు ధర రూ.13 వేలు దాటలేదు. కరోనా సమయం లో కొంత ఇబ్బంది ఎదురైనా ఆ తర్వాత రెండేళ్ల పరిస్థితులు ఆశాజనకంగా ఉన్నాయి. అయితే, 2024, 2025లో ధరల పతనం కొనసాగుతోంది. 2022, 2023 సంవత్సరాల్లో మార్కెట్లో ధరలు బాగా ఉండడంతో ఇదే తరహాలో ధరలు పెరుగుతాయని ఆశించి రైతులు మిర్చి సాగుపై ఆసక్తి కనబర్చారు.



అనూహ్యంగా గతేడాది జనవరి నుంచి ధరలు తగ్గడంతో కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసిన సరుకు కదలడం లేదు. 2023తో పోలిస్తే మేలైన రకాలకు క్వింటాలుకు రూ.10 నుంచి 15 వేల వరకు ధర తగ్గింది. మేలు రకాలు బాడిగ, దేవనారు డీలక్సు, తేజ వెరైటీలకు 2022, 2023 సంవత్సరాల్లో గరిష్టంగా రూ.20 వేల నుంచి రూ. 28 వేల వరకు ధర పలికింది. గత ఏడాది, ఈ ఏడాది సగటున రూ.10 వేల నుంచిరూ.15 వేలు తగ్గింది. ఎకరాకు ఎగటున పది క్వింటాళ్ల మిర్చి దిగుబడి వస్తుందని అంచనా. ధర తగ్గడంతో ఎకరాకు రూ.లక్ష నుంచి రూ. లక్షన్నర వరకు రైతులకు నష్టం వస్తోంది. గతేడాది ఇదే పరిస్థితి ఎదురైంది. ఈ ఏడాదీ ఇదే పరిస్థితి కొనసాగుతోంది.ఎగుమతి ఆర్డర్లు తగ్గాయని, ఇతర రాష్ట్రాల్లో కూడా మిర్చి సాగు పెరిగిందని, అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ లేదని చెబుతూ గత కొంతకాలంగా మిర్చి ధరలను వ్యాపారులు తగ్గిస్తున్నారు. గతేడాది కన్నా ఈ ఏడాది ధరలు మరింత తగ్గాయి అని ప్రభుత్వ ఆదుకోకపోతే రాబోయే కాలంలో పొలం పండించే రైతులు ఉండాలని వాపోతున్నారు.



**ఆదుకోకుంటే అప్పుల పాలవుతాం**

**అంజయ్య బి. చెర్లో పల్లె**

గతేడాది 3 ఎకరాల్లో మిర్చి సాగు చేశారు.ఎకరా 15 క్వింటాళ్ల నుంచి 20 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. ధర క్వింటా రూ.18వేల చొప్పున అమ్మాను. ఈ సారి నాలుగు ఎకరాల్లో సాగు చేసినా ఎకరాకు15 నుండి 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. కానీ క్వింటా ధర రూ.10వేల నుంచి రూ.12వేల వరకు మాత్రమే ఉంది. ప్రభుత్వమే ఆదుకోవాలి. లేదంటే అప్పుల పాలవుతాం.

# మోటార్ వర్కర్స్ కు సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలి

**- ఆటో కార్మికులకు వాహన మిత్ర సదుపాయాన్ని కల్పించాలి**

**- ఏఐటీయూసీ డిమాండ్**



అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 04):

ఆటో కార్మికులకు వాహన మిత్ర పథకం కింద రూ. 15,000ఇవ్వాలని, కార్మికులకు నష్టం కలిగించే జీవో నెంబర్ 21, 31 రద్దు చేయాలని, మోటార్ వర్కర్స్‌కు సంక్షేమం బోర్డు ను ఏర్పాటు చేయడంతో పాటు అపరిష్కృతంగా ఉన్న కార్మిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ప్రదర్శన జరిగింది. ఈ ర్యాలీ స్థానిక పూల సుబ్బయ్య శాంతి భవన్ నుండి సబ్ కలెక్టర్‌కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు అందే నాసరయ్య మాట్లాడుతూ కార్మిక సంక్షేమమే తమ ప్రభుత్వధ్యేయమని పదేపదే ప్రకటించే పాలక వర్గం ఆచరణలో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.ఎన్నికల ముందు ఇచ్చినహామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు మోటార్‌వర్కర్స్ కు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలనిఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిత్యం వందల సంఖ్యలో రాకపోకలు సాగించే మార్కాపురం చెరువు కట్టపై వున్న రోడ్డు గుంతల మయంగా మారిపోయిందని, ఈ గుంతలను పూడ్చాలని గతంలో అనేక సందర్భాల్లో అధికారులను కోరినప్పటికీ ఫలితంలేకపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. గుంతల మయం కావడంతో ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు అ మార్గంలో ప్రయాణం చేయాలంటే అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని, కొన్ని సందర్భాల్లో యాక్సిడెంట్స్‌కు గురికావలసి వస్తుందన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతల మయంగా ఉన్న రహదారుల్లో మరమ్మత్తులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎఐటియుసి నాయకులు, సబ్ కలెక్టర్ కార్యాలయం లో సూపరింటెండెంట్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్కె కాశీం, ఆటో వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలూరు వెంకటరెడ్డి యూనియన్ నాయకులు రాముడు, ఆంజనేయులు పాల్గొన్నారు.

# ఆ మండల అధికారి



## చాలా హాట్ గురూ..... !

**- ఆ పార్టీ మద్దతు నాకు ఉందంటున్న వైనం....**

**- బెదిరింపులకు గురి చేస్తూ చిరుద్యోగులపై ప్రతాపం...**

**- క్రింది స్థాయి ఉద్యోగుల నుండి నగదు వసూలు?...**

**- సెలవులకు ఇంత... పర్మిషన్ ఇవ్వాలంటే ఇంత..**

**అది ఆయన నైజం...**

**- ఏసీబీ ట్రాప్ లో అధికారి....**

అగ్ని న్యూస్,ఎర్రగొండపాలెం(మార్చి 04):

నియోజకవర్గం లో మండల స్థాయి అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఓ అధికారి పని తీరు వివాదాస్పదంగా మారింది.. నియోజకవర్గంలో బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ఆ అధికారి పని తీరుపై విమర్శలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. తమ్ముడు సైతం అధికారి విధులు నిర్వహించిన ప్రాంతాలలో పలు ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం కూడా ఆయన బాధ్యతలను నిర్వహిస్తున్న ఆ ప్రాంతంలో సెలవులకు ఒక రేటు, ఇతర బాధ్యతలకు మరొక రేటు అన్న రీతిలో ఉన్న వారి వద్ద నుండి నగదు వసూలు చేశారని సమాచారం... గత కొద్ది రోజుల క్రితం ఆ మండల పరిధిలో గ్రూప్ 2 పరీక్షలకు హాజరైన అభ్యర్థుల వద్ద నుండి సెలవు ఇవ్వడానికి 10 వేల రూపాయలు, సెలవు మంజూరు చేయడానికి 5 వేల రూపాయలు వసూలు చేశారని వార్తలు, ఆ మండలంలో వినిపిస్తున్నాయి. మొత్తం మీద ఆ మండల అధికారి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి నేటి వరకు ఆ మండల అధికారి పని వివాదాస్పదంగా నే మారింది. నేనింతే నా రూటే సపరేటు. అధికారి పని తీరుపై అనేక విమర్శలు తలెత్తి ఉన్నాయి కానీ కొంతమందికి అనుకూలంగా ఆయన బాధ్యతలు నిర్వహించడంతో మండల అధికారిగ ఆయనకు బాధ్యతలు అప్పగించారు.దీనిని ఆసరాగా చేసుకుని క్రింది స్థాయి ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సమాచారం. ఒకసారి జిల్లా అధికారులు ఆ మండల అధికారి పై దృష్టి సారిస్తే ప్రతి ఒక్కరు ఆయనపై ఫిర్యాదు చేయడానికి సంసిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

# అంగన్వాడీ కేంద్రం లో చిరుధాన్యాలపై అవగాహన




అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 04) :

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మార్కాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ నందు మంగళవారం నిర్వహించారు. ఈ నెల ఒకటవ తేదీ నుంచి 8 వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సీడీపీఓ సుశీల దేవి తెలిపారు. వారోత్సవాలలో భాగంగా మంగళవారం యోగాఆసనాలు, చిరుధాన్యాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. పట్టణంలోని భగత్ సింగ్ కాలనీ లో కోడ్ నెంబర్ 61,62,63, 70 అంగన్వాడి సెంటర్ లలో ఆరోగ్యం, సంతోషకరమైన మహిళ మరియు ఆరోగ్యం సంపూర్ణ ఆహారం, పోషకాహర సదస్సుల నిర్వహణ, పోషకాహర ప్రదర్శన, చిరుధాన్యాలు, యోగా గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ సుశీల దేవి, సూపర్వైజర్ ఎం.బుజ్జి,కె.రవికుమారి,ఎంఎస్కేలు కోమలి, వి. కమల, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## పోతలపాడు లో పొలం పిలుస్తోంది



అగ్ని న్యూస్,తర్లుపాడు (మార్చి 04): మండలంలోని పోతలపాడు, కందల్లపల్లె గ్రామాలలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారి టి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య చేయించుకొనుటకు మార్చి 31 వరకు గడువు పెంచినారని, రైతులు ఆధార్ నెంబర్ కు ఫోన్ నెంబర్ లింక్ లేనప్పటికీ ఫేషియల్ ద్వారా నమోదు ప్రక్రియ పూర్తిచేసే వెసలబాటు కల్పించినారని, అలానే మార్క్ ఫెడ్ వారు తర్లుపాడు సొసైటీ ద్వారా వారంలో కందుల ను ప్రభుత్వ మద్దతు ధర రూ.7550/- క్వింటా కు కొనుగోలు చేస్తాం అని, కంది రైతులందరూ బయట మార్కెట్ నందు తక్కువ ధరకు అమ్ముకొనరాదని, సొసైటీ ద్వారా మద్దతు ధరకు అమ్ముకొనవలెనని విజ్ఞప్తి చేశారు.వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ జె. సౌజన్య మాట్లాడుతూ ఈనెల 1 వ తేదీ నుండి 31వ తేదీ వరకు ప్రతి గ్రామం లోనూ 4 నెలల పైబడిన దూడల నుండి ప్రతి పాడి గేదెలకు, ఎద్దులకు, గాలికుంటు టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఈ వ్యాధి వస్తే పాడి పశువుల లో పాలు గణనీయంగా తగ్గుతాయని, ఎద్దులలో పనిచేసే సామర్థ్యం తగ్గిపోతుందని తల్లి పాలు తాగే లేగ దూడలు సైతం మరణిస్తాయని వివరించారు. గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు కచ్చితంగా చేయించాలని కోరారు. అదే విధంగా 4 నుండి 8 నెలల వయస్సు ఉన్న పెయ్యి దూడలకు బ్రూసిల్లోసిస్ టీకాలు వేయడం జరుగుతుందన్నారు. పశు బీమా పథకం మళ్లీ అందుబాటులో ఉందని మిగిలిన రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రం నందు కానీ, పశువైద్య కేంద్రంలో కానీ సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సహాయక సిబ్బంది రాధ,శ్వేత, ముని కాశయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేసిన పెరుమాళ్ళ



అగ్ని న్యూస్,తర్లుపాడు (మార్చి 04): మండలం లోని తర్లుపాడు గ్రామానికి చెందిన కీ.శే. పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు 13వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు పెరుమాళ్ళ బాల మోహన్ రావు, తర్లుపాడు హిందూ ప్రాథమిక పాఠశాలలో ఉన్న 110 మంది విద్యార్థులకు ,వేసవి ని దృష్టి లో పెట్టుకొని 3500/- రూపాయలు విలువ గల వాటర్ బాటిల్స్ ని, చాకోలెట్స్ ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మస్తానయ్య , ఫిజియోథెరపీ డాక్టర్ కోటేశ్వరరావు ,పాఠశాల చైర్మన్ పఠాన్ ఫిరోజ్ ఖాన్ , కొలగట్ల భాస్కర్ రెడ్డి ,ఉపాధ్యాయులు కృష్ణకుమారి, విజయ, వెంకటేశ్వర్లు, వనిత జ్యోతి పాల్గొన్నారు. వాసవి వనిత క్లబ్ సభ్యులు రంగరత్నమ్మ మొదలైన వాళ్ళు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మిరప పంటను పరిశీలించిన ఏ.ఓ దేవిరెడ్డి




అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 04):

మండలంలోని వేములకోట, మార్కాపురం అర్బన్ పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఆయన రైతులతో కలిసి మిరప పంటను పరిశీలించారు.తదుపరి వేములకోట,మార్కాపురం అర్బన్ పరిధిలోని రైతు సేవా కేంద్రంలో గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామసభలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రతి రైతుకూ ఒక గుర్తింపు విశిష్ట సంఖ్యను ఇవ్వాలని నిర్ణయించిందని, ఇందులో భాగంగా గ్రామంలోని రైతు సేవాకేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా సెటిల్ మెంట్ (అసైన్డ్ / డీకే భూమి కాకుండా) భూమి కల్గిన రైతులు ఫార్మర్స్ రిజిస్ట్రీ పోర్టల్ నందు తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. పేర్లు నమోదు చేసుకోవడం వలన రైతలకు బహుళ ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకము, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు లింక్ అయిన ఫోన్ నెంబర్ తీసుకొని రైతు సేవా కేంద్రంలోని సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములకోట, మార్కాపురం అర్బన్ సిబ్బంది సుబ్బమ్మ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తోనే ఆరోగ్యం




అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 04) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల ఒకటో తేదీ నుండి ఎనిమిదో తేదీ వరకు అంగన్వాడీ కేంద్రంలో వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మంగళవారం వారోత్సవాల్లో భాగంగా చిన్నారులకు చిరు ధాన్యాల ప్రాధాన్యతను వివరిస్తూ కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని రాయవరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రం నందు అంగన్వాడి చిన్నారులకు చిరుధాన్యాలు, వాటి ప్రాముఖ్యత పై కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి పాల్గొని చిరు ధాన్యాల యొక్క ప్రాముఖ్యతను చిన్నారులకు వివరించారు. చిరు ధాన్యాలతో ఎలాంటి ఆహార పదార్థాలు తయారు చేసుకోవచ్చో వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త పద్మ, నాగలక్ష్మి, హెల్పర్ అల్లూరమ్మ పాల్గొన్నారు.

RK అగ్ని న్యూస్ The Power Of Truth

05 బుధవారం , మార్చి 2025

# వేసవి విడిది లో దాహార్తిని తీర్చే వారు ఎవరు?


## - అలంకార ప్రాయంగా నీటి ట్యాంకులు

అగ్ని న్యూస్,తర్లుపాడు(మార్చి 04):మండలం లోని లక్ష్మక్కపల్లి, సూరేపల్లి, జగన్నాధపురం, మేకలవారి పల్లి గ్రామాల లో వేసవి ఆరంభం లోనే నీటి ఏద్దడి మొదలైనది. ఆయా గ్రామాలలో జలజీవన్ మిషన్ ద్వారా చూపుడికే కొళాయిలు దర్శనం ఇస్తున్నాయి. విషయానికి వస్తే సూరేపల్లి గ్రామం లో జలజీవన్ మిషన్ ద్వారా కొళాయిలు వేశారు. కానీ నీరు వదిలిన పాపాన పోలేదు. అందరికి మెయిన్ బజారు లో ఉన్న మోటార్ వద్దకు వచ్చి పట్టుకునే పరిస్థితి నెలకొన్నది. ఆ మోటార్ నుండి ట్యాంక్ లకు కనెక్షన్ ఇచ్చే అధికారే కరువయ్యారు. సూరేపల్లి గ్రామం లో నీటి ట్యాంక్ లు నిరూపయోగంగా ఉన్నాయి. నీటి సమస్య కూడా ఉన్నది. ఉన్న నీటి బోర్లను ట్యాంక్ లకు కనెక్షన్ ఇస్తే కొంతమేరా నీటి సమస్య తొలుగు తుందని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు. జగన్నాధపురం గ్రామం లో ఎస్ సి కాలనిలో ఒక మోటార్ కాలిపోయి ఏడు నెలలు కాగా, ఇంకో బోరు మోటార్ కాలిపోయి వారం అవడంతో ప్రత్యామ్నాయంగా ఉన్న బోరు మోటార్ కాలిపోవడం తో అదే కాలనిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల నుండి వారం రోజులుగా నీరు మోసుకుంటున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకుపోయినా సమస్య తీర్చలేదని జనం వాపోతున్నారు. అంగన్వాడీ స్కూల్ వద్ద ఉన్న బోరు మోటార్ బిగిస్తే కాలనీ మొత్తం వస్తాయని ఎస్సి కాలనీ వాసులు కోరుతున్నారు. మేకలవారి పల్లి గ్రామం లో గల బిసి కాలనీ వాసులకు నెల నుండి నీరు లేక ఇబ్బంది పడుతున్నారు. పశువులకు నీరు లేక మోసుకోవాలన్నా చాలిచాలని నీరు వస్తుందడంతో ,ఇబ్బంది ఉందని అన్నారు. జలజీవన్ ద్వారా పేరుకే ఇంటీంటికి కొళాయిలు ఇచ్చారు కానీ, నీరు వచ్చిన దాఖలాలు లేవని బీసీ కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. నూతన బోరు వేసి నీటి ఎద్దడిని అరికట్టాలని అధికారులను వేడుకుంటున్నారు. బోరు ఏర్పాటు లోపు ట్యాంకర్ లను ఏర్పాటు చేయాలనీ కాలనీ ప్రజలు కోరుతున్నారు. లక్ష్మక్కపల్లి గ్రామం లో సాగర్ నీరు వస్తున్నాయని ప్రభుత్వం లిస్ట్ లో మాత్రమే అని సాగర్ వాటర్ ఒక్కరోజు కూడా గ్రామానికి నీరు వచ్చిన దాఖలాలు లేవని అన్నారు. లక్ష్మక్కపల్లి గ్రామం లో ఎస్ సి కాలనిలో నీటి సమస్య ఉందని ట్యాంక్ లో పాచి, పేకాట ముక్కలతో దర్శనం ఇస్తుందని ట్యాంక్ కి నీరు వచ్చేల చేసి ట్యాంక్ లో నీరు వస్తే ట్యాంక్ నుండి నేరుగా కొళాయిలకు నీరు వస్తాయని అసలే వేసవి కాలం మొదలు అయ్యిందని నీటి సమస్య తలేత్త కుండా చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు కోరారు. ఎన్ని సార్లు పంచాయితీ కార్యదర్శి కి చెప్పిన చిన్న చిన్న సమస్య లు మిరే చూసుకోవాలని అంటున్నారని తెలిపారు. ఎంపీడివో దృష్టికి తీసుకెళ్తే అసలు నేను చెయ్యను అని అంటున్నారని ఎస్ సి కాలనీ ప్రజలు తెలిపారు. లక్ష్మక్క పల్లి బీసీ కాలనీ లో నీరు రాక ఇబ్బందిగా ఉందని ప్రజలు వాపోయారు. లక్ష్మక్కపల్లి గ్రామం లో గల ప్రభుత్వ పాఠశాల వెనుక పంచాయితీ బోరు పైపు లీకు అయ్యి నీటి కుంట ను తలపిస్తుందని ప్రజలు తెలిపారు. ఇకనైనా ఉన్నత అధికారులు స్పందించి నీటి సమస్యను తీర్చాలని జనం కోరుతున్నారు.


సూరేపల్లి లో నీరు లేక విలవిలా బోతుతున్న నీటి ట్యాంక్


జగన్నాధపురం ఎస్సి కాలనిలో నీరు లేక స్కూల్ లో నుంచి నీరు మోసుకుంటున్న కాలనీ ప్రజలు

జగన్నాధపురం ఎస్ సి కాలనిలో మోటార్ కాలిపోయి ఏడునెలలుగా నిరూపయోగంగా ఉన్న బోరు నీటి ట్యాంక్




లక్ష్మక్కపల్లి ఎస్ సి కాలనీ నీరు లేక బోసి పోతున్న నీటి ట్యాంక్..


జగన్నాధపురం ఎస్ సి కాలనిలో చిల్ల చెట్లను తలపిస్తున్న నీటి ట్యాంక్

సూరేపల్లి లో అరుగులుగా ఉపయోగ పడుతున్న నీటి ట్యాంక్




మేకలవారి పల్లి బిసి కాలనీ లో నెల రోజులు గా నీటి ఇక్కట్లు

లక్ష్మక్కపల్లి గ్రామం లో ప్రభుత్వ పాఠశాల వెనుక లీకు అయ్యి పైపు వృధాగా పోతున్న నీరు




లక్ష్మక్కపల్లి ఎస్ సి పాలెం లో పేకలతో దర్శనం ఇస్తున్న నీటి ట్యాంక్

# వణుకు పుట్టిస్తున్న విద్యుత్ తీగలు

## - ఏమరుపాటుగా ఉంటే ప్రాణాలు పోవాల్సిందే

## - ఎమ్మెల్యే చెప్పినా పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు

(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)





పట్టణం లోని ఎస్సీ బీసీ కాలనీ అది. అంతా రెక్కాడితే కానీ డొక్కాడని జీవులు. చిన్నపాటి సొంత ఇంట్లో సంతోషంగా గడుపుదామని అనుకుంటే ఇంటి మీదుగా పోతున్న విద్యుత్ తీగలు ఒక రాగాన కునుకు తీయనీయడం లేదు. ఆ విద్యుత్ తీగలు ఎప్పుడు యమపాశాలై ప్రాణాలు తీస్తాయో అని జనం బిక్కు బిక్కు మంటున్నారు. ఇంతకీ ఆ విద్యుత్ తీగలు అంతలా ఎందుకు భయపిస్తున్నాయని ఆలోచిస్తున్నారా?పట్టణంలోని ఎస్సీబీసీ కాలనీలో ప్రధానమైన 33 కెవి విద్యుత్ తీగలు ఉన్నాయి. తర్లుపాడు రోడ్ లోని విద్యుత్ శాఖ కార్యాలయం నుండి చెరువు మీదుగా పారిశ్రామిక వాడకు ఆ లైన్ నిర్మాణం చేశారు. చాలా సంవత్సరాల క్రితమే ఈ లైన్‌ను అధికారులు వినియోగించడం నిలిపివేశారు.చెరువులో ఉండే స్తంభాలు పడిపోవడం, అక్కడ లైన్ కూడా తీసేయడం తో ఈ మార్గాన విద్యుత్ సరఫరా పారిశ్రామిక వాడకు చేరడం లేదు. చెరువులో స్తంభాల పడిపోయిన చెరువు అంచు వరకు ఉండే స్తంభాలకు విద్యుత్ సరఫరా నిరంతరం కొనసాగుతుంది ఈ లైన్ ను ఎందుకు ఉపయోగించకపోగా, ఈ ప్రాంత వాసులను కలవరపెడుతున్న పరిస్థితి చూడొచ్చు హై పవర్ లైన్ కావడం తరచూ ఇళ్ల మీద నుండి వెళ్తున్న తీగలతో షార్ట్ సర్క్యూట్స్ జరుగుతుండడంతో ఆ ప్రాంత వాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ప్రయోజనం లేకపోవడంతో, తాజాగా ఎమ్మెల్యే కందుల నారాయణ దృష్టికి కూడా విషయం తీసుకెళ్లారు. సాక్షాత్తు ఎమ్మెల్యే కందుల, అధికారులను పిలిపించి ఈ లైన్ తొలగించండి అంటూ చెప్పినప్పటికీ, ఆ దిశగా అధికారులు అడుగులు వేస్తున్న పాపాన పోలేదు. ఎస్సీ బీసీ కాలనీ చివర స్తంభం నుండి ఎరుకల వాళ్ళు నివసించే ప్రాంతానికి వెళ్లే విద్యుత్ సరఫరా మాత్రమే నిలిపివేశారు. విద్యుత్ శాఖ కార్యాలయం నుండి ఎస్సీ బీసీ కాలనీ చివరి వరకు ఉన్న స్తంభాలకు అలానే విద్యుత్ సరఫరా కొనసాగుతుంది. ఈ స్తంభాలు , లైన్ తో ఎటువంటి ప్రయోజనం లేకపోయినప్పటికీ, అధికారులు దానిని తొలగించేందుకు సుతారం అనడంలో ఆంతర్యం ఏమిటి అనేది జనాలకు అర్థం కాని సమస్య. ఇలా పట్టణంలో పలు ప్రాంతాల్లో హైపవర్ ఓల్టేజ్ కలిగిన విద్యుత్ తీగలు అక్కడక్కడ దర్శనమిస్తున్నప్పటికీ, వాటిని ఎందుకు తొలగించడం లేదు ? పైగా వాటిని ఎప్పుడూ ఉపయోగించిన పాపాన కూడా పోలేదు కదా ! మరి తొలగించవచ్చు కదా? అనేది సామాన్య మానవుని ప్రశ్న. ఎమ్మెల్యే చెప్పినా తొలగించక పోవడంలో ఆంతర్యం ఏమిటి అనేది ఏలికలకు, పాలికలకే ఎరుక..!

### స్తంభం వాకిటికి అడ్డంగా ఉందని చెప్పినా...

రిటైల్ ఆర్మీ ఉద్యోగి యోగయ్య ఆవేదన ...



ఇంటి లోపలికి వెళ్ళే వాకిటికి అడ్డంగా స్తంభం వేశారని,ఎస్సీ బీసీ కాలనీ కి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి యోగయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ స్తంభం కూడా నెర్రెలు ఇచ్చి, విరిగి పడేలా ఉందన్న తొలగించడం లేదు అని ఆయన చెప్పారు.అలాగే వీధి లో ఒకటి రెండు స్తంభాలు పక్కకు ఒరిగి పోయాయని, అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని కాలనీ వాసులు అంటున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పందించి, మా వీధి సమస్య తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.

# ఫిబ్రవరిలో తగ్గిన రిజిస్ట్రేషన్ల ఆదాయం




(అగ్ని ప్రతినిధి, అమరావతి)

ఏపీలో గత నెలలో రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్లు తగ్గడంతో ఆ మేరకు ఆదాయం తగ్గింది. 2024 ఫిబ్రవరిలో వచ్చిన ఆదాయం రూ.862.75 కోట్లతో పోల్చితే ఈ ఏడాది ఫిబ్రవరిలో రూ.737.14 కోట్ల ఆదాయం వచ్చింది. ఫిబ్రవరి 1 నుంచి కొత్త మార్కెట్ విలువలు అమల్లోకి రావడంతో అత్యధికులు జనవరిలోనే రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. మార్కెట్ విలువల పెంపు, ఆర్థిక సంవత్సరం ముగింపు తదితర కారణాలతో రిజిస్ట్రేషన్లు పెరగలేదని భావిస్తున్నారు.

# 8న మార్కాపురం కి రానున్న సీఎం చంద్రబాబు

## - ఏర్పాట్లు పరిశీలించిన సబ్ కలెక్టర్ త్రివినాగ్



(అగ్ని న్యూస్, మార్కాపురం)

మార్కాపురం పట్టణం లో ఈ నెల 8 వ తేదీ సిఎం చంద్రబాబు పర్యటన ఖరారు అయ్యింది. సీఎం పర్యటన నేపథ్యంలో బహిరంగ సభ, హెలిప్యాడ్ కోసం అనువైన స్థలాలను సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, తహశీల్దార్ చిరంజీవి మంగళవారం పరిశీలించారు.బహిరంగ సభ కోసం ఎస్వికెపి కళాశాల మైదానం, హెలిప్యాడ్ దిగేందుకు సాయి బాలాజి స్కూల్ పక్కన లేదా బాయ్స్ హై స్కూల్ ఆవరణ ను పరిశీలించారు.సిఎం చంద్రబాబు మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు వస్తున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)